## తెలంగాణకు బీఆర్ఎస్‌తోనే ఉజ్వల భవిష్యత్తు



విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన రామరావు తండాకు చెందిన బీజేపీ నాయకులు

**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

మహేశ్వరం, సెప్టెంబర్ 26: తెలంగాణకు బీఆర్ఎస్‌తోనే ఉజ్వల భవిష్యత్తు ఉందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రామరావు తండాకు చెందిన 30 మంది బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజూనాయక్, పార్టీ సీనియర్ నాయకుడు దేవ్లా నాయక్ ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి బీఆర్ఎస్ కండువా లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణకు శ్రీరామ రక్ష అని ఆమె తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలిపిస్తామన్నారు. నియోజవర్గాన్ని ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజక వర్గాన్ని రెండింతల అభివృద్ధి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. నియోజక వర్గం ఎమ్మెల్యేగా మీరందరు ఆశీర్వదించి నన్ను మరో సారి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

## కాంగ్రెస్ నాయకులు గులాబీ గూటికి

పరిగి, నవంబర్ 26 : కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది యువకులు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పరిగి మున్సిపాలిటీకి చెందిన 2, 3వ వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారిగళ్ల జంగయ్య తన అనుచరులతో కలిసి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుంటామని వారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వేముల కిరణ్, నాయకులు రవికుమార్, బైండ్ల అశోక్, చెన్నయ్య, వెంకటయ్య, కొమ్ము నందు, నాగులపల్లి గోపాల్ తదితరులు ఉన్నారు.

# సారుకే జై.. కారుకే సై

- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి గులాబీ గూటికి చేరుతున్న నాయకులు
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసల పర్వం
- ఇతర పార్టీల విధానాలు నచ్చక.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గులాబీ తీర్థం పుచ్చుకుంటున్న నాయకులు, కార్యకర్తలు
- మరోసారి ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తాం.. ఎమ్మెల్యే అభ్యర్థులు

## ఐటీ దాడులకు అదరం.. బెదరం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి


తాండూరు, నవంబర్ 26: తప్పు లేనప్పుడు ఐటీ దాడులకు అదిరేది లేదు.. బెదిరేది లేదని, కాంగ్రెస్, బీజేపీ కుట్రలతోనే తమ బంధుమిత్రులపై ఐటీ దాడులు జరిగాయని తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తాండూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నదని, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కడితే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. గడిచిన తొమ్మిదన్నర ఏండ్లలో తాండూరు నియోజకవర్గంలో రూ.1672.49 కోట్ల అభివృద్ధి పనులు చేశామన్నారు. రూ.1648.12 కోట్ల సంక్షేమ పథకాలు ప్రజలకు అందించినట్లు తెలిపారు. తాండూరు పట్టణ అభివృద్ధి పనులకు రూ.1191.86 కోట్లు, తాండూరు మండలంలో అభివృద్ధి పనులకు రూ.236.14 కోట్లు, యాలాల మండలంలో అభివృద్ధి పనులకు 97.77 కోట్లు, బషీరాబాద్ మండలంలో అభివృద్ధి పనులకు 68.18 కోట్లు, పెద్దేముల్ మండలం, కోట్ పల్లి పరిధిలోని పలు గ్రామాల అభివృద్ధి పనులకు రూ.78.54 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. మళ్లీ గెలిపించండి.. అందరు గర్వపడేలా పని చేస్తానని హామీ ఇచ్చారు. వారంటీ లేని గ్యారెంటీలు కాంగ్రెస్ పార్టీవని ఎద్దేవా చేశారు. ఆరు దశాబ్దాలు పాలించిన ఏమి చేయకుండా మళ్లీ ఆరు గ్యారెంటీలా? అని ఆయన విమర్శించారు. రూ.100 కోట్లకు బీజేపీ నన్ను కొనాలని చూసిన తాండూరు బిడ్డగా అమ్ముడు పోలేదన్నారు. తాండూరు ప్రజలకు సేవకుడిగా మరణించేంత వరకు పని చేస్తానన్నారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కరుణం పురుషోత్తంరావు, సిద్రాల శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, కోహిర్ శ్రీనివాస్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధికి పట్టం కట్టండి**

తాండూరు రూరల్ : బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని తాండూ రు ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సంగంకలాన్, చింతామ ణి పట్టణంతో పాటు నియోజకర్గంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు అధిక సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎం కాబోతున్నారని జోస్యం చెప్పారు. తాం డూరులో బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించబోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ 10 ఏండ్ల కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీకి చెంది న నాయకులు పార్టీలో చేరారని తెలిపారు. మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉమాశంకర్‌ముదిరాజ్, ఉమ్మడి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, వీరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

## ప్రతిపక్షాల అక్రమాలపై దృష్టి సారించండి



ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ముకునూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 26 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ గ్రామాలకు చెందిన నాయకులు గులాబీ గూటికి చేరుతున్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్యం హన్మంత్‌రెడ్డి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండల పరిధిలోని ముకునూరు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్‌కు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం అంకితభావంతో పని చేయాలన్నారు. అలాగే ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రతిపక్ష పార్టీలు అక్రమాలకు పాల్పడే అవకాశముందని, అలాంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. తెలంగాణ కోసం పుట్టిన బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించుకుని మన ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మొద్దు అంజిరెడ్డి, కాయితి మోహన్‌రెడ్డితో పాటు ముకునూరు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్**

ఆమనగల్లు (మాడ్గుల), నవంబర్ 26 : రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి మూడోసారి అధికారం కట్టబెట్టడం ఖాయమని కల్వకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్ అన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగయ్యగౌడ్‌తో పాటు దాదాపు 30 మంది కాంగ్రెస్ నాయకులు రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బట్టు ధర్మారెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బట్టు భూపతి రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి జంగయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే ఇటీవల బీజేపీలో చేరిన విఠాయిపల్లికి చెందిన బన్నే నర్సింహా తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానని తెలిపారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరారు. అంతకు ముందు కొత్త బ్రాహ్మణపల్లి గ్రామంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచార సభలో మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లాలయ్య గౌడ్, నాయకులు సంతోష్, చంద్రయ్య, రామస్వామి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా ఉమెన్స్ జూడో లీగ్‌లో గురుకుల విద్యార్థినికి వెండి పతకం

మొయినాబాద్, నవంబర్ 27 : ఇండియా ఉమెన్స్ జూడో లీగ్ చాంపియన్ షిప్‌లో చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల/కళాశాలకు వెండి పతకం లభించింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని తోలుకట్టా గ్రామంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల/కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని దీపిక కేరళ రాష్ట్రంలోని త్రిస్సూర్‌లో 3వ సౌత్ జోన్ ఖేలో ఇండియా ఉమెన్స్ జోడ్ లీగ్ 2023-24 పోటీల్లో పాల్గొని సౌత్ జోనల్ స్థాయిలో వెండి పతకాన్ని సాధించారు. వెండి పతకాన్ని సాధించిన దీపిక డిసెంబర్ నెలలో 25 నుంచి 28 వరకు లక్నోలో నిర్వహించే ఆల్ ఇండియా ఉమెన్స్ జూడో లీగ్‌కు ఎంపికైంది. దీపిక జాతీయ స్థాయిలో నిర్వహించే జూడో లీగ్‌కు ఎంపిక కావడంతో గురుకుల విద్యా సంస్థ రంగారెడ్డి/హైదరాబాద్ పశ్చిమ ప్రాంతీయ సమన్వయకర్త డాక్టర్ శారదావెంకటేశ్, కళాశాల ప్రిన్సిపాల్ డి.రమాదేవి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు అభినందించారు.



వెండి పతకాన్ని సాధించిన దీపిక